గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ కె. సి. భాను

సివిల్ రివిజన్ పిటిషన్ నెం. 71 / 2015

ఉత్తర్వు:

అదనపు సీనియర్ సివిల్ జడ్జి, నరసారావు పేట కోర్టు యొక్క ఒరిజినల్ సూట్ నెం. 416/2011 లోని ఐ.ఏ నెం.1505/2011 లో తేదీ. 29.02.2012 నాటి ఉత్తర్వు ధృవీకరించబడినది.ఈ ఉత్తర్వుకు వ్యతిరేకముగా అప్పీలు చేయబడిన, సి.ఎం.ఏ.నెం.12/2012 లో XIII అదనపు జిల్లా జడ్జి, నర్సారావు పేట , తేదీ. 12/08/2004న జారీ చేసిన ఉత్తర్వుకు వ్యతిరేకముగా, ప్రస్తుత సివిల్ రివిజన్ పిటిషను భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 227 ప్రకారం నిర్దేశించబడినది.

**2.** ప్రస్తుత రివిజన్ పిటిషన్ ను పరిష్కరించుటకు అవసరమైన సంక్షిప్త వాస్తవాలను ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు:

వాస్తవానికి, దావా షెడ్యూల్ ఆస్తి బోల్లేపల్లి బుచ్చయ్యకు చెందినది, ఆయన తన భార్యకు అనుకూలంగా రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ ను తేదీ. 11.07.2005 లో అమలుపర్చేను.ఆ తరువాత ప్రతిగ్రహీత గిఫ్ట్ డీడ్ ను స్వీకరించెను మరియు అటువంటి ఆస్తిని, నమోదైన క్రయ పత్రము ద్వారా తేదీ.26-07-2005 న జి.పద్మ అను వారికి రూ.60,000 లకు అమ్మేను మరియు పిటిషనరుకు స్వాధీనము చేసెను. అప్పటినుండి పద్మ ఆస్తి యొక్క స్వాధీనము మరియు అనుభవమును కలిగి యుండును. అపరిచిత వ్యక్తులైన ప్రస్తుత ప్రతివాదులు/దావాలో ప్రతివాదులు అస్థిపై హక్కు/హక్కు మరియు లేకుండా ఆస్తిలో జోక్యము చేసుకొనుటకు ప్రయాత్నించుచున్నారనియు, ప్రస్తుత పిటిషనరు శాశ్వత నిషేదాజ్ఞ కొరకు దావాను మరియు తాత్కాలిక నిషేదాజ్ఞకొరకు కూడా దరఖాస్తు వేసినారు.

**3.** పిటిషనరు గాని లేదా ఆమె పూర్వీకులు హక్కు మూలము కలిగిన వారికి గాని హక్కు దావా షెడ్యూల్ ఆస్తిపై హక్కు మరియు ఆసక్తి లేదని పేర్కొనుచూ ప్రస్తుత ప్రతివాదులు /దావాలో ప్రతివాదులు కౌంటర్ ను వేసినారు. తేదీ.10-06-1985 నాటి రిజిస్టర్డ్ సేల్ డీడ్ లో దావా షెడ్యూల్ ఆస్తిలో భాగము మరియు విడదీయరానిదనియు, మరియు అప్పీలును కొట్టివేయాలనియూ కోరినారు.

**4.** రికార్డులో ఉన్న విషయాలను పరిశీలించిన తరువాత, విచారణ కోర్టు పేర్కొన్న మధ్యంతర దరఖాస్తును కొట్టివేసినది. మరియు అప్పీలు చేసిన మీదట అది స్థిరపరచబడినది.

**5.** దావా వేయడానికి ముందు ప్రశ్నలో ఉన్న దావా షెడ్యూల్ ఆస్తిని పిటిషనర్ యొక్క స్వాధీనము మరియు అనుభవమును కలిగియున్నదని అర్హత గల అధికారుల నుండి అనుమతి పొందిన తర్వాత పిటిషనర్ షెడ్యూల్ ఆస్తిలో నిర్మాణము మొదలుపెట్టి నారనియు, ప్రస్తుత పిటినర్ల ప్రాజ్ఞుల న్యాయవాది వాదించేను. అందువలన సివిల్ రివిజన్ పిటిషన్ ను స్వీకరించవలెనని ప్రార్థించేను.

**6.** మధ్యంతర ఉత్తర్వు అనుమతి లేక తిరస్కరణ బాగా స్థాపితమైన మూడు సూత్రాల ద్వారా మార్గదర్శకము చేయబడును, అవి 1) ఆస్తి మీద పిటిషనర్ల ప్రాధమిక హక్కు మూలము మరియు ఆసక్తి కలిగియున్నారా 2) సమతుల్యత యొక్క అనుకూలత పిటిషనర్ల పక్షాన ఉన్నదా మరియు 3) తాత్కాలిక నిషేదాజ్ఞ ఉత్తర్వు వలన అనుమతించబడినచోపిటిషనర్లు, సరిచేయు వీలుకాని తీవ్రనష్టములవలన భాధ పడుతున్నారా.

**7.** ఏక పక్ష మధ్యకాలీన నిషేదాజ్ఞ ఉత్తర్వు పొందిన తరువాత అర్హులైన అధికారుల నుండి పిటిషనర్ల ప్లాను అనుమతి మరియు *ఆమోదము పొందిన* తరువాత దావా షెడ్యూల్ఆస్తిలో నిర్మాణము మొదలు పెట్టినరానియు, సవాలు చేయబడిన ఉత్తర్వులో అప్పీలు కోర్టుచే గమనించబడినది ప్రశ్నలో ఉన్న ఆస్తి ఖాళీ స్థలమైనందు వలన, దావా పరిష్కారము పెండింగ్ లో ఉండగా తాత్కాలిక నిషేదాజ్ఞ ఉత్తర్వు కొరకు అర్హుల కాదా అనునది ప్రధాన దావాలోనే పరిష్కరించవల్సియుండును, ఎందుకనగా దావా లో కోరబడిన ముఖ్యమైన ఉపశమనముమరియు మధ్యంతర ఉపశమనము రెండూ ఒకటే. ప్రశ్నలో ఉన్న ఆస్తి ఖాళీ స్థలమైనందు వలన, దావా పరిష్కారము పెండింగ్ లో ఉండగా తాత్కాలిక నిషేదాజ్ఞ ఉత్తర్వు కొరకు అర్హులు కాదా అనునది ప్రధాన దావాలోనే పరిష్కరించవల్సియుండును, ఎందుకనగా, దావా లో కోరబడిన ముఖ్యమైన ఉపశమనము మరియు మధ్యంతర ఉపశమనము రెండూ ఒకటే.

**8.** సరిచేయలేని నష్టముకు సంబంధించి, తాత్కాలిక నిషేధాజ్ఞ మంజూరు చేయని ఎడల, ప్రశ్నలోని ఆస్తి ఖాళీ స్థలమైన కారణముగా,పిటిషనరు ఎటువంటి సరిచేయలేని నష్టమును అనుభవించరు.కానీ, ఏక పక్ష మధ్యంతర నిషేధ ఉత్తర్వు ముసుగులో, పిటిషనర్ దావా షెడ్యూల్ ఆస్తిలో నిర్మాణము చేయరాదు. పిటిషనర్ కు సమతుల్యత యొక్క *అనుకూలత లేదు.అందువల్ల,* ఈ అంశాలన్నింటినీ పరిశీలిస్తే,

ట్రయల్ కోర్ట్ మరియు అప్పీలేట్ కోర్ట్ పిటిషనర్ కు అనుకూలంగా నిషేధాజ్ఞను అనుమతించుటకు నిరాకరించాయి మరియు ఆ ఉత్తర్వులో ఈ కోర్టు జోక్యం కలుగచేసుకొనుటఅవసరం లేదు.

9. ఆ ప్రకారంగా, సివిల్ రివిజన్ పిటిషన్ కొట్టివేయబడినది.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు **ఉండదు.** ఏవైనా ఇతర దరఖాస్తులు రివిజన్ లో ఉన్నట్లయితే అవి ముగించబడతాయి.

న్యాయమూర్తి కె. సి. భానుజనవరి 30,2015.